జై బోలో.. గణేష్ మహరాజ్‌కీ


జియాగూడలో.. శివకుమార్ యాదవ్, లక్ష్మీనారాయణ

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధుల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. వివిధ మండపాల్లో కొలువుదీరిన బొజ్జ గణపయ్యలను భక్తులు సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండపాల నిర్వాహకులు, దాతలు పలు మండపాల వద్ద అన్నదానాలు చేపట్టారు. పలు ప్రాంతాల్లోని గణనాథులను నిమజ్జనానికి తరలించారు.
– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


న్యూసాయినగర్ టైగర్ యూత్ అసోసియేసన్ ఆధ్వర్యంలో..


భవానీ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. తలసాని సాయియాదవ్


గోషామహల్‌లో.. డీసీసీ ప్రెసిడెంట్ అనిల్‌కుమార్‌యాదవ్ సతీష్ కుమార్


పూజల్లో.. బీఆర్ఎస్ నేత ఆల పురుషోత్తమ్‌రావు


జై గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


గుడిమల్కాపూర్ మహేష్‌నగర్‌లో..


గ్యాన్‌బాగ్ కాలనీ రామానంద్ రెసిడెన్సీలో..


పార్వతీ బాలగణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. ఆలే జితేంద్ర తదితరులు


ఇస్సామియా బజార్‌లో..


వినాయక పూజల్లో బీజేపీ నాయకులు దేవర వంశీ తదితరులు


గుడిమల్కాపూర్‌లో.. బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, వంశీ తదితరులు


బేగంబజార్‌లో.. రఘునందన్ యాదవ్ పూజలు


బేలాలో.. మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, సదానందయాదవ్


అశోక్‌నగర్‌లో..


లక్ష్మీదాస్‌బాగ్‌లో..


చుడిబజార్‌లో.. నందకిశోర్ వ్యాస్ బిలాల్, పప్పుమాత్రే


గోల్కొండ మోహాలా గంజ్‌లో..


గోల్కొండ రిసాల బజార్‌లో..


గౌలిగూడలో..


బేగంబజార్ లక్ష్మీ నివాస్‌లో..


కార్వాన్ హనుమాన్ స్ట్రీట్ వినాయక మండపంలో అమర్‌సింగ్, భాస్కర్, రాజు


డిగ్నిటీ హౌసింగ్ కాలనీలో మాదన్నపేట్ ఇన్‌స్పెక్టర్ సునీల్


శ్రీ మాత మాణికేశ్వర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. భవానీనగర్ ఇన్‌స్పెక్టర్ రవీందర్


సంతోష్‌నగర్‌లో..


ఇమాంపురాల్ ఎన్‌బీఎస్‌లో.. పాటిల్, మదిర సత్యనారాయణ


చంద్రయాన్-3 వినాయక మండపంలో మజ్లిస్ పార్టీ నాయకుడు రాజేశ్వర్‌రావు


సిద్దిగంజ్ శివశంకర్ బాల భక్త సమాజం ఆధ్వర్యంలో..


గణపతి పూజల్లో పాల్గొన్న భక్తులు


బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


అంబికానగర్‌లో..

క్లుప్తంగా...

నేడు మీరాలంమండిలో మట్టి గణపతి నిమజ్జనం

చార్మినార్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ ప్రాంగణంలో మట్టి విగ్రహాన్ని నిమజ్జనం చేయనున్నామని మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తాము కొన్నేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నామన్నారు. ఉదయం 11:30 గంటలకు మహా పూర్ణాహుతి, రాత్రి 8.30 గంటలకు పంచామృతం, 11 రకాల పండ్ల రసాలు, 54 రకాల సుగంధ ద్రవ్యాలు, 108 కలశాలతో నిమజ్జనం జరుగుతుందన్నారు.త

సమీక్షా సమావేశం

అబిడ్స్: రాబోయే ఎన్నికలను పురస్కరించుకుని హైదరాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల పర్యావేక్షకులు బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆధ్వర్యంలో ఈ సమావేశం చేపట్టారు. ఎన్నికల్లో డీఎల్‌ఓలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. పలు నియోజకవర్గాలలో డీఎల్‌ఓల పనితీరును సమీక్షించారు. చంద్రాయణగుట్ట ఎన్నికల అధికారి ఆర్డీఓ సూర్యప్రకాష్, బహదూర్‌పురా ఎన్నికల అధికారి దశరథ్ సింగ్ పాల్గొన్నారు.

ప్రపంచ శాంతికి మహా యజ్ఞం

జియాగూడ: ప్రపంచ శాంతి సామరస్యాన్ని కాపాడడానికి, భాగ్యనగర పురోభివృద్ధిని కోరుకుంటా లతమా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, యాగ నిర్వాహకురాలు కొంపెల్ల మాధవిలత అన్నారు. మంగళవారం జియాగూడ రంగనాథస్వామి ఆలయం నుంచి భారత భాగ్య సమృద్ధి యజ్ఞం ప్రచార కార్యక్రమంలో భాగంగా నగర సంకీర్తన కార్యక్రమాన్ని చేపట్టారు. జియాగూడ రంగనాథనగర్, వడ్ల బస్తీ, కురుమ బస్తీ, మల్లన్న గుడి, వెంకటేశ్వరనగర్, లక్ష్మీనరసింహ నగర్ తదితర ప్రాంతాల్లో సంకీర్తన నిర్వహించారు. యమన్‌సింగ్, లక్ష్మీనారాయణ, శంకరన్న, మహేష్, రామ్, ఆంజనేయులు, అశోక్, భాస్కర్ గుప్తా పాల్గొన్నారు.

పరామర్శ

హనీఫ్ అలీ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ముఖ్తార్ అబ్బాస్ నక్వీ

దబీర్‌పురా: మాజీ సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ మెంబర్, బీజేపీ సీనియర్ నాయకుడు హనీఫ్ అలీ కుటుంబసభ్యులను మంగళవారం బీజేపీ నాయకులు, కేంద్ర మాజీ వక్ఫ్ మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నక్వీ, రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కల్పించారు. హనీఫ్ అలీ సోమవారం తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందగా మొఘల్‌పురాలో అంత్యక్రియలు నిర్వహించారు.

దూద్‌బౌలిలో 'మేరీ మాటీ.. మేరా దేశ్'

మట్టిని సేకరిస్తున్న ఉమామహేంద్ర

చార్మినార్: ఆజాదీ కా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకొని మేరీ మాటీ.. మేరా దేశ్ క్యాంపెయినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దూద్‌బౌలిలోని కాల భైరవ హనుమాన్ ఆలయం వద్ద ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో కలిసి బీజేపీ నాయకులు టి. ఉమామహేంద్ర తదితరులు మట్టిని సేకరించారు.

బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలి

డీఎంఈ వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులు

సుల్తాన్‌బజార్: వైద్య ఆరోగ్యశాఖలో జీఓ నెంబర్: 48 ద్వారా చేపట్టే బదిలీలలో పెర్‌పెరిల్ వైద్యులకు అన్యాయం జరుగుతుందని ప్రొఫెసర్ డాక్టర్ నిర్మ ల దేవి, డాక్టర్ శ్రీకాంత్, అరుణాదేవి, ఆయిషా ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కోఠి డీఎంఈ కార్యాలయం ముందు వారు నిరసన వ్యక్తం చేశా రు. అనంతరం డీఎంఈ రమేష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఇచ్చిన హామీ మేరకు జీఓ నెంబర్:48 లో కేవలం హైదరాబాద్ జిల్లాలో ఉన్న వైద్యులకే న్యాయం జరిగేలా ఉందన్నారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే విధులను బహిష్కరించి సమ్మె చేపడుతామని హెచ్చరించారు.

ఐదో ఆర్థిక శక్తిగా భారత్


ఉద్యోగ నియామకపత్రాలను అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

గన్‌ఫౌండ్రీ: భారతదేశం ప్రపంచంలో ఐదో ఆర్థిక శక్తిగా అవతరించిందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో తపాలశాఖ ఆధ్వర్యంలో 'రోజ్‌గార్ మేళా'నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రోజ్‌గార్ మేళాలో నేటివరకు 6 లక్షల మంది యువత ఉద్యోగాలు పొందినట్లు వెల్లడించారు. గ్రామీణం నుంచి పట్టణాల వరకు 12 లక్షల ఉద్యోగాల భర్తీలను వేగవంతంగా పూర్తిచేస్తున్న ఘనత ప్రధాని మోదీ ప్రభుత్వానిదే అన్నారు. కానీ తెలంగాణలో మాత్రం 17 సార్లు ఉద్యోగ నోటిఫికేషన్ రద్దు కావడం వారి పనితీరుకి నిదర్శనమని ఎద్దేవా చేశారు. అనంతరం వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన 238 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తపాలశాఖ అధికారులు డాక్టర్ పీవీఎస్ రెడ్డి, ఎం.శ్రీలత, కేఏ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి


జ్ఞాపికను అందుకుంటున్న చెన్నయ్యగారి సరిత


చాంద్రాయణగుట్ట: చాకలి ఐలమ్మ పోరాట పటిమను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని రజక సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు, చాంద్రాయణగుట్ట బీఆర్ఎస్ నాయకురాలు చెన్నయ్యగారి సరిత అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, మాజీ మంత్రి బస్వరాజ్ సారయ్యలు సరితకు ఐలమ్మ చిత్ర పటాన్ని అందజేసి సత్కరించారు.


లాల్‌దర్వాజా మోడ్ వద్ద..

ఐలమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి...

గౌలిపురా: చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెంకటేశ్ పిలుపునిచ్చారు. మొఘల్‌పురా డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం లాల్‌దర్వాజా మోడ్ వద్ద ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, సురేశ్‌బాబు, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి


క్రీడాకారులతో స్పోర్ట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్

గన్‌ఫౌండ్రీ: విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ అన్నారు. మంగళవారం ఎల్బీ స్టేడియంలో ఇటీవల జరిగిన 67వ రాష్ట్ర స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడల్లో బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడా అకాడమీలు పతకాలు పండించే కేంద్రాలుగా మారాలని సూచించారు. అనంతరం క్రీడకారులు ఆకాష్(51 కిలోల విభాగం), శివసంపత్(110కిలోల), ఎన్ సతీష్ (65కిలోల)ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారులు చంద్రారెడ్డి, ధనలక్ష్మి, రవీందర్, ఓఎస్‌డీ నర్సయ్య పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ


నరేష్‌రెడ్డి

నాంపల్లి: తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్చార్సీ) డీఎస్పీగా పి.నరేష్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. రాచకొండ కమిషనరేట్ మల్కాజిగిరి ఏసీపీగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో డీఎస్పీగా పనిచేసిన ఆకుల శ్రీనివాస్ మల్కాజిగిరి ఏసీపీగా బదిలీపై వెళ్లారు.

జీఓ నెం:142ను సవరించాలి

సుల్తాన్‌బజార్: తెలంగాణ గెజిటెడ్ అధికారులకు జీఓ నెం:142 అన్యాయం చేసే విధంగా ఉందని, దానిని సవరించేలా కృషి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ టీజీఓ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ గెజిటెడ్ అధ్యక్షురాలు వి.మమతకు రాష్ట్ర అధ్యక్షుడు ఖలీమ్‌ఉద్దీన్ అహ్మద్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ విషయమై సీఎం కేసీఆర్‌తో మాట్లాడుతానని మమత హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ జీఓను సవరించాలని, లేని పక్షంలో టీజీఓల ఆధ్వర్యంలో నిరసన చేపడుతామని ఆయన హెచ్చరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, రవీందర్‌గౌడ్, కృష్ణయాదవ్, వెంకటయ్య పాల్గొన్నారు.

అభినందనలు


శ్రీదేవికి మొక్కను అందజేస్తున్న ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రహ్మత్ అలీ

అబిడ్స్: వాణిజ్య పన్నుల శాఖ నూతన ఇన్‌చార్జ్ కమిషనర్‌గా నియమితులైన డాక్టర్ టి.కె.శ్రీదేవికి ఆ శాఖ కేంద్ర కార్యవర్గం అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రహ్మత్ అలీ మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దేవులపల్లి శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షుడు హరిప్రసాద్, ఉపాధ్యక్షులు మధు, సీసీటీ అధ్యక్షుడు ఫణీంద్ర పాల్గొన్నారు.

'పేదలకు అండగా మజ్లిస్ పార్టీ'


డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులతో ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: మజ్లిస్ పార్టీ పేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. రెండవ విడత డబుల్ బెడ్‌రూమ్ లక్కీ డ్రాలో ఇళ్లు లభించిన వారు మంగళవారం ఆయనను టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు గూడు లభించిందని ఎమ్మెల్యే కౌసర్ వల్లే ఇది సాధ్యమైందని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ పేదలకు అందుబాటులో ఉంటున్నానని వారి సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తున్నానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారికి కూడా తాను అన్ని విధాలుగా సహకరిస్తున్నానన్నారు. ముఖ్యంగా మహిళల స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకునే వారికి తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మజ్లిస్ నాయకులు ఉన్నారు.

వచ్చే నెల నుంచి సదరం క్యాంప్‌లు నిర్వహిస్తాం


వైద్యులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ సునీత

గోల్కొండ: దివ్యాంగుల కోసం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో వచ్చే నెల నుంచి సదరం క్యాంప్‌లు నిర్వహిస్తున్నామని తెలంగాణ వైద్య విధానం పరిషత్ డీసీహెచ్ఎస్ డాక్టర్ సునీత అన్నారు. మంగళవారం ఆమె గోల్కొండ ఏరియా ఆస్పత్రిని సందర్శించి ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మజహర్ ఉల్లాతో సదరం క్యాంపు ఏర్పాటుపై చర్చించారు. ఆమె మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో దివ్యాంగుల కోసం సదరం క్యాంప్ నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ప్రతి మంగళవారం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో సదరం క్యాంప్ ఉంటుందని ఆమె అన్నారు. ఈ క్యాంప్‌కు వచ్చే దివ్యాంగులు ఈ-సేవా కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోని స్లాట్ బుక్ చేసుకోని ఆస్పత్రికి రావాలని ఆమె సూచించారు. ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాస్‌రావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ రాములు, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ క్రాంతి తదితరులున్నారు.

గౌలిపురాలో అధికారుల పర్యటన

జలమండలి అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి

గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి, జలమండలి డీజీఎం విద్యాసాగర్, మేనేజర్ ముఖరం బాబా, లైన్‌మెన్ సర్వేశ్, పర్వతాలు పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో కలుషిత నీరు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీ వ్యవస్థ తదితర సమస్యలను పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని నెలకొన్న ప్రధాన సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు వాటి పరిష్కారం చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీజేవైఎం భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు ఎ.శివచంద్ర గిరి, డివిజన్ అధ్యక్షులు జి.రఘుకాంత్, మహిళా మోర్చా నాయకురాలు అనిత, బస్తీవాసులు పాల్గొన్నారు.